క్లుప్తంగా

నాణ్యత ప్రమాణాలు పాటించాలి

ఆదిలాబాద్‌రూరల్: మనఊరు.. మనబడి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సెక్టోరియల్ అధికారి నారాయణ అన్నారు. గురువారం మండలంలోని అంకోలి పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో కొనసాగుతున్న మరమ్మతు పనులు, భోజనశాల, మరుగుదొడ్ల పనులు పరిశీలించారు. సెక్టోరియల్ అధికారి కంటె నర్సయ్య, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు నరేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

తాంసి అటవీ సెక్షన్ అధికారిగా హైమద్

తాంసి: తాంసి అటవీ సెక్షన్ అధికారిగా హైమద్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఇన్‌చార్జి ఫారెస్ట్ సెక్షన్ అధికారిగా పనిచేస్తున్న ప్రేంసింగ్ గాదిగూడకు బదిలీ అయ్యారు. ఆదిలాబాద్ బీట్ అధికారి పనిచేస్తున్న హైమద్‌ను పదోన్నతిలో భాగంగా తాంసి అటవీ సెక్షన్ అధికారిగా నియమించారు.

ప్రయోగ పరీక్షల తనిఖీ

బోథ్: మండల కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియేట్ ప్రయోగ పరీక్షలను ఫ్లయింగ్ స్క్వాడ్ జాదవ్ బలరాం గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. కాపీయింగ్‌కు పాల్పడకుండా చూడాలన్నారు. డిపార్ట్‌మెంటల్ అధికారి సత్యనారాయణ, సీఎస్‌లు ఉన్నారు.

నాణ్యమైన విద్యనందించాలి

తాంసి: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని జిల్లా సెక్టోరియల్ అధికారి నర్సయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిత స్వచ్ఛంద సంస్థ, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎస్‌ఎంసీ చైర్మన్‌లు, ఉపాధ్యాయులకు, సర్పంచ్‌లకు పాఠశాలల నిర్వహణ, అభివృద్ధిపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి నారాయణ, ఎంఈవో శ్రీకాంత్, పాఠశాల హెచ్‌ఎం రాజేశ్వర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ కృష్ణ, ఏఎస్సై కేశవ్ స్వామి, సర్పంచ్‌లు రోహిత్, సదానంద్, శంకర్ పాల్గొన్నారు.

పారదర్శకంగా పనులు చేపట్టాలి

నార్నూర్: ఉపాధిహామీ పనులు పారదర్శకంగా చేపట్టాలని ఎంపీపీ కనక మోతుబాయి అన్నారు. గురువారం మండలంలోని ఖైర్‌డట్వా గ్రామంలో ఉపాధిహామీ పనులు ప్రారంభించారు. రైతులకు ఉపయోగపడే పనులు చేపట్టడంతో పాటు పని చేసే కూలీలకు క్రమం తప్పకుండా డబ్బులు చెల్లించాలన్నారు. ఆమె వెంట టీఏ సచిన్ జాదవ్, తుడందెబ్బ మండలాధ్యక్షుడు కనక ప్రభాకర్ పాల్గొన్నారు.

స్టార్స్ కల్చరల్ ఫెస్టివల్ పోటీల్లో ప్రతిభ

నార్నూర్: ఉట్నూర్‌లోని కేబీ కాంప్లెక్స్‌లో ఈనెల 15న నిర్వహించిన స్టార్స్ కల్చరల్ ఫెస్టివల్ పోటీలో గాదిగూడ మండలంలోని ఝరి ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొట్నాక్ రాజేశ్వర్ తెలిపారు. గురువారం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాలలో సర్టిఫికెట్లు అందజేసి, అభినందించారు. కార్యక్రమంలో వార్డెన్ రాంకిషన్, కొట్నాక్ జలపత్‌రావు, ఉపాధ్యాయులు సోమాజి, రాములు, సుంగు, తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

ఆదిలాబాద్‌రూరల్: ఉట్నూర్ ఎక్స్ రోడ్డు వద్ద ఆదివాసీ పురోహిత్ ప్రధాన్ సమాజ్ సంఘ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించే హీరాసుక్క జయంతిని విజయవంతం చేయాలని ఉట్నూర్ డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గేడం నిరంజన్, ఆత్రం నారాయణలు కోరారు. గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) జిల్లా అధ్యక్షుడు గోడం గణేష్, వివిధ ఆదివాసీ సంఘాల నాయకులకు ఆహ్వాన పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మడావి వసంత్, మడావి బాలాజీ, మెస్రం లక్ష్మణ్, కొట్నాక్ శ్యాంసుందర్, భాస్కర్, ఆత్రం నారాయణ్ పటేల్ పాల్గొన్నారు.

'ఉపాధి' పనుల పరిశీలన

తలమడుగు: మండలంలోని రుయ్యాడి గ్రామంలో చేపడుతున్న ఉపాధి పనులను గురువారం ట్రెయినీ కలెక్టర్ శ్రీజ పరిశీలించారు. గ్రామంలో ఎంత మందికి జాబ్ కార్డులు ఉన్నాయి. ఎంత మంది ఉపాధి పనులకు వస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమాకాంత్, ఎంపీవో దిలీప్, సర్పంచ్ పోతరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఆబౌఫ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పరిహారం అందించాలి

తాంసి: పిప్పల్‌కోటి రిజర్వాయర్ నిర్మాణంలో సాగుభూములు కోల్పోతున్న రైతులకు ఎకరానికి రూ.20 లక్షల పరిహారం చెల్లించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సామ సంతోష్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం రైతులకు మద్దతుగా రిలే దీక్షలో పాల్గొన్నారు. ప్రభుత్వం పరిహారం చెల్లించడంలో ఎందుకు జాప్యం చేస్తుందని ప్రశ్నించారు. మండల అధ్యక్షుడు రాకేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి అంకం అశోక్, మండల ఉపాధ్యక్షుడు వెంకటేష్, రైతులు స్వామి, నసీరుద్దీన్, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించేలా..

- పొదుపు సంఘాల సభ్యులకు అవగాహన
- వసూలు కోసం ఐకేపీ ఉద్యోగుల పల్లెబాట



మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులతో మాట్లాడుతున్న అధికారులు

ఆదిలాబాద్‌రూరల్: గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పొదుపు సంఘాల అతివలకు ఏటా బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి ద్వారా రుణాలు అందిస్తున్నారు. ఆయా రుణాలు పొందిన వారు తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకుంటూ ఆర్థికంగా నిలదొక్కుకుని ప్రతీ నెలా రుణ వాయిదాలు చెల్లించాలి. అయితే అవగాహన లేకపోవడం, క్షేత్రస్థాయిలో మహిళల మధ్య తగదాలు వస్తుండడంతో మండలంలో మొండి బకాయిలు పేరుకుపోతున్నాయి. మొండి బకాయిలను వసూలు చేయాలని ఉన్నతస్థాయి అధికారుల నుంచి ఒత్తిడి పెరగడంతో ఐకేపీ ఉద్యోగులు గ్రామాల బాట పడుతున్నారు.

మండలంలో 644 సంఘాలు..

మండలంలో 34 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో 38 గ్రామైక్య సంఘాలున్నాయి. వీటి పరిధిలో 644 స్వయం సహాయక సంఘాలున్నాయి. ఇందులో సుమారుగా 7,100 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. వీరు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం వీరికి ఏటా బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి పథకాల ద్వారా రుణాలు అందిస్తుంది. అయితే 2022- 23 ఆర్థిక సంవత్సరంలో రూ. 16 కోట్ల రుణాలు ఇచ్చేందుకు లక్ష్యం పెట్టుకున్నారు. ఇందులో ఇప్పటి వరకు ఈఏడాది రూ. 9.80 కోట్లు అందజేశారు. వాయిదాలను సక్రమంగా చెల్లించే మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు స్త్రీనిధి పథకం కింద రూ. 1.60 కోట్ల రుణాలు అందజేశారు. ఇందులో రుణాలు పొందినా.. చెల్లించని వారు కూడా ఉన్నారు. బ్యాంక్ లింకేజీ ద్వారా తీసుకున్న రుణాలను చెల్లించడంలో 58 గ్రూపులు ఉండగా రూ. 37 లక్షల వరకు మొండి బకాయిలు ఉన్నాయి. స్త్రీనిధి కింద 32 గ్రూపులకు చెందిన వారు రూ. 28 లక్షలు చెల్లించాల్సి ఉంది.

అవగాహన లేకనే..

రుణాలు తీసుకున్న మహిళలు వ్యాపారంలో డబ్బు పెట్టుబడిగా పెడుతుండగా అవగాహన లేక నష్టపోతున్నారు. వ్యాపార నిర్వహణ, రుణాల చెల్లింపులపై సెర్ప్ ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వాల్సి ఉండగా.. ఎక్కడా అలాంటి కార్యక్రమాలు నిర్వహించడం లేదు. అలాగే చనిపోయిన వారి పేరున ఉన్న రుణాలు చెల్లించేందుకు కుటుంబసభ్యులు ముందుకు రావడం లేదు. దీంతో ఒక్కరు చెల్లించకపోవడంతో మిగిలిన వారు కూడా కట్టడం లేదు. వలసలు వెళ్లిన వారు అందుబాటులోకి రావడం లేదు. వచ్చినా వారు చెల్లించే పరిస్థితులు లేవు. ఫలితంగా బకాయిలు పెరుగుతున్నాయి.

అవగాహన కల్పిస్తున్నాం



మహిళా సంఘాలకు ఇచ్చిన రుణాల్లో మొండి బకాయిలుగా ఉన్న వాటిని గుర్తించి వారు చెల్లించేలా ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తున్నాం. రికవరీ కోసం బృందాలను సైతం ఏర్పాటు చేశాం. ప్రస్తుతం సీజన్ కొనసాగుతున్నందున గ్రామాలకు వెళ్లి తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లించాలని సూచిస్తున్నాం. ప్రధానంగా స్త్రీనిధి రుణాల రికవరీపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం.

– శుద్ధోదన్, ఏపీఎం, ఆదిలాబాద్ రూరల్

మత రాజకీయాలను ప్రోత్సహించొద్దు

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న



జైనథ్: భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే రామన్న

జైనథ్: మత రాజకీయాలను ప్రోత్సహించొద్దని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. గురువారం మండలంలోని కేదర్‌పూర్‌లో హనుమాన్ ఆలయం, గిమ్మ గ్రామంలో సూర్యనారాయణ ఫంక్షన్ హాల్, జైగిరిధారి ఆలయం, రిటైర్డ్ ఆఫీసర్స్ ఫంక్షన్ హాల్, ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నేతృత్వంలోని అన్ని గ్రామాల్లో ఆలయాలు నిర్మిస్తూ.. ఆధ్యాత్మికత పెంపొందించేందుకు కృషి చేస్తోందన్నారు. నిజమైన హిందుత్వ వాది అయిన బీఆర్‌ఎస్‌ను రానున్న ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. గిమ్మ గ్రామంలో ఆధ్యాత్మిక కేంద్రాలకు స్థలాలను విరాళంగా ఇచ్చిన జలగం గంగన్న, కాళ్ల విఠల్ జైగిరిధారి, భగవంత్‌రావ్‌లను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, వైస్ ఎంపీపీ సావాపూరే విజయ్ కుమార్, తుమ్మల వెంకట్ రెడ్డి, సర్పన్ లింగారెడ్డి, కోల భోజన్న, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న కేంద్రం

ఆదిలాబాద్‌టౌన్: ప్రజా వ్యతిరేక విధానాలతో కేంద్ర ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జైనథ్ మండలం నిరాల గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, నిరాల సర్పంచ్ సునంద ప్రభాకర్, జెడ్పీటీసీ వెంకట్ రెడ్డి, రోకండ్ల రమేష్, కౌన్సిలర్ శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీసీల సంక్షేమానికి కృషి

ఆదిలాబాద్‌టౌన్: బీసీల సంక్షేమానికి తన వంతుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. ఇందులో సంఘం అధ్యక్షుడు దత్తు, కార్యదర్శి శ్రీనివాస్, కాళ్ల విఠల్, నర్సారెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేలా కార్యక్రమాలు



ప్రశంసా పత్రాలు అందజేస్తున్న ప్రేమేందర్

ఆదిలాబాద్‌అర్బన్: ఉపాధ్యాయుడిగా పని చేసిన ధర్మేందర్ సింగ్ యువతలో, విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేలా అనేక కార్యక్రమాలు చేపట్టారని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు, గణిత మేధావి సర్దార్ ధర్మేందర్ సింగ్ జయంతి సందర్భంగా ఆదిలాబాద్‌లోని ధర్మ పాఠశాలలో కాల్సా ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం రక్తదాన నిర్వహించారు. ముందుగా ధర్మేందర్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గణితం, సైన్స్‌పై నిర్వహించిన ఒలంపియాడ్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మున్సిపల్ చైర్మన్ ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ వెనగంటి సోహన్ సింగ్, బల్బీర్ సింగ్, సత్నం కౌర్, ప్రణీత్ కౌర్, సత్యం సింగ్, సొసైటీ సభ్యులు సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, జీవన్ రెడ్డి, ప్రతాప్, అరుణ్, ప్రశాంత్, శివరాజ్ సింగ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగు సద్వినియోగం చేసుకోవాలి



నార్నూర్: కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఆదిలాబాద్‌టౌన్: కంటివెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని శాంతినగర్ కాలనీలో ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమాన్ని పరిశీలించారు. 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ అజయ్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నార్నూర్: కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యురాలు స్నేహా అన్నారు. గురువారం గాదిగూడ మండలంలోని పర్సువాడ(బి) గ్రామంలో నిర్వహిస్తునన కంటివెలుగు శిబిరాన్ని పరిశీలించారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారు కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఉచితంగా కళ్లద్దాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.

విద్యార్థులు ఒత్తిడికి గురికావొద్దు



మాట్లాడుతున్న అధికారి శ్రీకాంత్

ఆదిలాబాద్‌టౌన్: విద్యార్థులు ఒత్తిడికి గురికావద్దని జిల్లా పొగాకు నియంత్రణ విభాగం అధికారి శ్రీకాంత్ అన్నారు. ప్రణాళిక ప్రకారం, అంశాల వారీగా పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని బాలికల పాఠశాలలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. అర్థంకాని విషయాలను సంబంధిత ఉపాధ్యాయుల ద్వారా నివృత్తి చేసుకోవాలని సూచించారు. పరీక్షలు శాశ్వతం కాదని, సబ్జెక్టుపై పట్టు సాధిస్తే ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో సహాయ సాంఘిక సంక్షేమ అధికారి నారాయణ రెడ్డి, వసతిగృహాల సంక్షేమ అధికారులు సురేందర్, విఠల్, దత్తు, జావేద్, చిరంజీవి, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

బజార్‌హత్నూర్: గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో రూ.15 లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో సీసీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం ఐకేపీ కార్యాలయంలో కస్టం హైరింగ్ సెంటర్ ప్రారంభించారు. జెడ్పీటీసీ మల్లేపూల నర్సయ్య, తహసీల్దార్ గంగాధర్, సర్పంచ్ లావణ్యసాయన్న, ఏపీవో గణేష్, ఉపసర్పంచ్ చట్ల విలాస్, కానిందే రాజారాం, రాజేశ్వర్, కవిందర్, పోతన్న, రఘన్‌రెడ్డి, సంతోష్, ప్రకాష్ పాల్గొన్నారు.

పేదింటి బిడ్డలకు అండగా ఉంటా..

బోథ్: పేదింటి ఆడ బిడ్డలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 11 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేశారు. బజార్‌హత్నూర్ మండలంలోని గంగాపూర్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త గంగాధర్ ఇటీవల మృతి చెందగా రూ.2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కు అందించారు. జెడ్పీటీసీ సంధ్యారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ రుక్మాన్‌సింగ్, సర్పంచ్ సురేందర్, మండల కన్వీనర్ నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

జైనథ్: ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని బీజేపీ నాయకుడు కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మేడిగూడలో నిర్వహించిన బాజీరావు బాబా సప్తాహ వేడుకలకు హాజరయ్యారు. బాజీరావు భక్తులతో కలిసి భజన, పల్లకి ఊరేగింపులో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాగర్కర్ శంకర్, సంతోష్‌రెడ్డి, కిష్టారెడ్డి, సంజీవ్, దేవిదాస్, బాజీరావు బాబాభక్తులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

మాజీ ఎంపీ పరామర్శ

తలమడుగు: మండలంలోని లింగి, కజ్జర్ల గ్రామాలలో బాధిత కుటుంబాలను బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు పరామర్శించారు. లింగి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ తోట వెంకటేష్ మాతృమూర్తి అమృతబాయి మరణించడంతో కుటుంబసభ్యులను పరామర్శించారు. కజ్జర్ల గ్రామానికి చెందిన శార్ద విట్టల్, అలుగంటి నర్సింహులు, ఇటీవల మృతిచెందడంతో కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు దేవరెడ్డి, జీవన్‌రెడ్డి, మొట్టె కిరణ్‌కుమార్, అబ్దూలా, ఉత్తమ్, వెంకటేశ్, వెంకట్‌రెడ్డి, నర్సింహులు పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్: మండలంలోని జాతర్ల గ్రామంలో డీఆర్‌డీఏ ఏపీడీ అర్క చరణ్‌దాస్ తల్లి రాధబాయి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఆదిలాబాద్ మాజీ ఎంపీ గొడం నగేష్ గురువారం గ్రామానికి చేరుకొని అర్క చరణ్‌దాస్, హరిదాస్, మధుకర్, తుకుడోజీలను పరామర్శించారు. ఎంపీటీసీ పెందూర్ ఈశ్వర్, నానం రమణ, చంద్రకాంత్‌బాబు ఉన్నారు.

కఠినంగా శిక్షించాలి

బోథ్: ఇచ్చోడ మండలానికి చెందిన జర్నలిస్టు ఖమర్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని బోథ్ మండల జర్నలిస్టులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జర్నలిస్టుపైనే అట్రాసిటీ కేసు నమోదు చేయడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో విలేకరులు సాయిని గంగాధర్, మంచికుంట సతీష్, రాము, నవీన్, పురుషోత్తం, అనిల్, దినేష్ రెడ్డి, ప్రవీణ్ పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి

తలమడుగు: రైతుల సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్ ఉమ్రాన్‌ఖాన్ వినతిపత్రం అందజేశారు. రైతు పద్మకర్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ హామీ ప్రకారం రైతులకు లక్ష రుణమాఫీ చేయాలన్నారు. పంటలకు 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతులు కాడే రాములు, ప్రేమేందర్, భీమన్న పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

నేరడిగొండ: పరిసరాల పరిశుభ్రత పాటించాలని సర్పంచ్ జాదవ్ కల్యాణి అన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని సవర్గాం గ్రామంలో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించారు. పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పిచ్చిమొక్కలు తొలగించారు.

సన్మానం

ఆదిలాబాద్‌రూరల్: ఇటీవల బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా నియమితులైన చిక్కాల దత్తు, కలాల శ్రీనివాస్‌ను ఏబీసీ సభ్యురాలు గంగ్రత్ సుజాత గురువారం సంఘ భవనంలో సన్మానించారు. ఇందులో ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంజీవ్ రెడ్డి, కౌన్సిలర్ అంబకంటి అశోక్, ఎన్‌ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు శాంతన్ రావు, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ వసీం, సంజయ్, శేఖర్, గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

టీబీ పరీక్షలు చేయించుకోవాలి



మాట్లాడుతున్న వైద్యాధికారి ఎండీ సద్దాం

నేరడిగొండ: టీబీ లక్షణాలు ఉంటే వైద్య పరీక్షలు చేయించుకోవాలని నేరడిగొండ పీహెచ్‌సీ వైద్యాధికారి ఎండీ సద్దాం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 43 మందికి టీబీ పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీబీ రోగులు దగ్గినప్పుడు ఒకరి నుంచి మరొకరికి వ్యాధి వ్యాప్తి చెందుతుందన్నారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్.. మురుగు తొలగించండి..



తాంసి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల వెనుక వైపు ఉన్న మురుగు నీటి గుంతతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. విద్యార్థుల కోసం నిర్మించిన మూత్రశాలల నుంచి వస్తున్న మురుగు బయటకు వెళ్లక అక్కడే నిలిచి ఉంటుంది.

– సంబంధిత అధికారి: శ్రీకాంత్, ఎంఈవో, ఫోన్: 85000 25580

'ప్రభుత్వ భూములు కబ్జా చేస్తున్నారు'



మాట్లాడుతున్న చిట్యాల సుహాసినిరెడ్డి

ఆదిలాబాద్: బీఆర్‌ఎస్ నాయకులు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చిట్యాల సుహాసిని రెడ్డి ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణవాడ కాలనీలో గురువారం నిర్వహించిన శక్తి కేంద్రం కార్నర్ మీటింగ్ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఆదిలాబాద్‌లో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం కింద నిధులు విడుదల చేసినప్పటికీ, సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే జోగు రామన్న, మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ విఫలమయ్యారని విమర్శించారు. పట్టణం నాలుగు దిక్కులా స్వాగత తోరణాలు ఏర్పాటు చేసి, ఇదే అభివృద్ధి అని ప్రజలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో నాయకులు దినేష్ మతోలియా, వేణుగోపాల్, లాలామున్న, తదితరులు పాల్గొన్నారు.

'కేంద్ర పథకాలపై తప్పుడు ప్రచారం'



మాట్లాడుతున్న మాధవ్‌రావు ఆమ్టే

నేరడిగొండ: కేంద్రం అమలు చేస్తున్న పథకాలపై బీఆర్‌ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు, మండల ఇన్‌చార్జి మాధవ్‌రావు ఆమ్టే అన్నారు. గురువారం మండలంలోని వడూర్‌లో ప్రజాగోస.. బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి కేంద్రం నిధులు ఇస్తున్నాప్పటికీ సీఎం కేసీఆర్ వాటిని మళ్లిస్తున్నారని మండిపడ్డారు. రైతులకు రుణమాఫీ చేసిందేమీ లేదన్నారు. ప్రజలు తిరగబడే రోజు వస్తుందన్నారు. కార్యక్రమంలో శక్తి కేంద్ర కార్నర్ ఇన్‌చార్జి చొక్కపెల్లి రాములు, జిల్లా కార్యదర్శి పరశురాం, ధన్‌రాజ్, హీరాసింగ్, సోలంకి ప్రశాంత్, అనుపట్ల సంజీవ్ కుమార్, ధర్మపురి రాఘవులు పాల్గొన్నారు.

పింఛన్ వస్తలేదు

వడూర్ గ్రామానికి చెందిన వృద్ధురాలు బీజేపీ నాయకులతో తన గోడును వెల్లబోసుకుంది. నాకు పింఛన్ రావడం లేదని వాపోయింది. జిల్లా ఉపాధ్యక్షుడు మాధవ్‌రావు ఆమ్టే మాట్లాడుతూ.. రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, అర్హులైన ప్రతిఒక్కరికీ పింఛన్ అందేలా చూస్తామన్నారు.

'ఆదివాసీలకు అన్యాయం చేయొద్దు'



మాట్లాడుతున్న సెడ్మకి ఆనంద్‌రావ్

ఆదిలాబాద్‌రూరల్: గిరిజన తెగలో ఇతర 11 కులాలను చేర్చి ఆదివాసీలకు అన్యాయం చేయవద్దని ఆదివాసీ జిల్లా నాయకుడు సెడ్మకి ఆనంద్‌రావ్ అన్నారు. గురువారం ఆదిలాబాద్ రూరల్ మండలంలోని కేబీ కాలనీలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఈనెల 20న ఐటీడీఏ ముట్టడికి పిలుపునివ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ కుల పెద్దలు మెస్రం దేవురావ్, రాంజీ, నాగోరావ్, సెడ్మకి భూమన్న, మంతు పాల్గొన్నారు.

ఐటీడీఏ ముట్టడిని విజయవంతం చేయండి

బోథ్: ఉట్నూర్‌లోని ఐటీడీఏ కార్యాలయ ముట్టడికి ఆదివాసీలందరూ తరలిరావాలని ఆదివాసీ నాయకులు కోరారు. గురువారం బోథ్ మండల కేంద్రంలో వారు మాట్లాడారు. అసెంబ్లీలో వాల్మీకి, బోయ, ఖైతి లంబాడాలతో పాటు 11 కులాలను షెడ్యూల్ తెగల జాబితాలో చేరుస్తున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటనపై వారు మండిపడ్డారు. కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా సలహాదారులు శంకర్, విశ్వేశ్వర్, సంగ్రాం, మారుతి, కేశవ్, భీంరావ్ పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

నేరడిగొండ: పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎస్సెస్సీ ఇంటర్నల్ వెరిఫికేషన్ టీం సభ్యులు సూచించారు. గురువారం మండలంలోని తేజాపూర్ జెడ్పీఎస్‌ఎస్ పాఠశాలను తనిఖీ చేశారు. బజార్‌హత్నూర్ పీజీ హెచ్‌ఎం ప్రత్యూష, మహేందర్, బాపురావులు మాట్లాడుతూ.. పరీక్షలంటే భయాందోళన చెందకుండా ప్రణాళికాబద్ధంగా చదవాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ గౌడ్, సిబ్బంది, ఎస్‌ఎంసీ చైర్మన్, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఆదిలాబాద్ : కె.రమేష్ - 8019715058
బోథ్ : ఖాజా మొయినొద్దీన్ - 7997958184
టోల్ ఫ్రీ నెం.: 1800 425 9899

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
ఆదిలాబాద్
99516 02888
99122 20764
Office mail : nzbadvt@gmail.com

క్లుప్తంగా

నాణ్యత ప్రమాణాలు పాటించాలి

ఆదిలాబాద్‌రూరల్: మనఊరు.. మన బడి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సెక్టోరల్ అధికారి నారాయణ అన్నారు. గురువారం మండలంలోని అంకోలి పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో కొనసాగుతున్న మరమ్మతు పనులు, భోజనశాల, మరుగుదొడ్ల పనులు పరిశీలించారు. సెక్టోరియల్ అధికారి కంటె నర్సయ్య, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు నరేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

తాంసి అటవీ సెక్షన్ అధికారిగా హైమద్

తాంసి: తాంసి అటవీ సెక్షన్ అధికారిగా హైమద్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఇన్‌చార్జి ఫారెస్ట్ సెక్షన్ అధికారిగా పనిచేస్తున్న ప్రేంసింగ్ గాదిగూడకు బదిలీ అయ్యారు. ఆదిలాబాద్ బీట్ అధికారి పనిచేస్తున్న హైమద్‌ను పదోన్నతిలో భాగంగా తాంసి అటవీ సెక్షన్ అధికారిగా నియమించారు.

ప్రయోగ పరీక్షల తనిఖీ

బోథ్: మండల కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియేట్ ప్రయోగ పరీక్షలను ఫ్లయింగ్ స్క్వాడ్ జాదవ్ బలరాం గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. కాపీయింగ్‌కు పాల్పడకుండా చూడాలన్నారు. డిపార్ట్‌మెంటల్ అధికారి సత్యనారాయణ, సీఎస్‌లు ఉన్నారు.

నాణ్యమైన విద్యనందించాలి

తాంసి: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని జిల్లా సెక్టోరియల్ అధికారి నర్సయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిత స్వచ్ఛంద సంస్థ, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎస్‌ఎంసీ చైర్మన్‌లు, ఉపాధ్యాయులకు, సర్పంచ్‌లకు పాఠశాలల నిర్వహణ, అభివృద్ధిపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి నారాయణ, ఎంఈవో శ్రీకాంత్, పాఠశాల హెచ్‌ఎం రాజేశ్వర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ కృష్ణ, ఏఎస్సై కేశవ్ స్వామి, సర్పంచ్‌లు రోహిత్, సదానంద్, శంకర్ పాల్గొన్నారు.

పారదర్శకంగా పనులు చేపట్టాలి

నార్నూర్: ఉపాధిహామీ పనులు పారదర్శకంగా చేపట్టాలని ఎంపీపీ కనక మోతుబాయి అన్నారు. గురువారం మండలంలోని ఖైర్‌డట్వా గ్రామంలో ఉపాధిహామీ పనులు ప్రారంభించారు. రైతులకు ఉపయోగపడే పనులు చేపట్టడంతో పాటు పని చేసే కూలీలకు క్రమం తప్పకుండా డబ్బులు చెల్లించాలన్నారు. ఆమె వెంట టీఏ సచిన్ జాదవ్, తుడుందెబ్బ మండలాధ్యక్షుడు కనక ప్రభాకర్ పాల్గొన్నారు.

స్టార్స్ కల్చరల్ ఫెస్టివల్ పోటీల్లో ప్రతిభ

నార్నూర్: ఉట్నూర్‌లోని కేబీ కాంప్లెక్స్‌లో ఈనెల 15న నిర్వహించిన స్టార్స్ కల్చరల్ ఫెస్టివల్ పోటీలో గాదిగూడ మండలంలోని ఝరి ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొట్నాక్ రాజేశ్వర్ తెలిపారు. గురువారం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాలలో సర్టిఫికెట్లు అందజేసి, అభినందించారు. కార్యక్రమంలో వార్డెన్ రాంకిషన్, కొట్నాక్ జలపత్‌రావు, ఉపాధ్యాయులు సోమాజి, రాములు, సుంగు, తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

ఆదిలాబాద్‌రూరల్: ఉట్నూర్ ఎక్స్ రోడ్డు వద్ద ఆదివాసీ పురోహిత్ ప్రధాన్ సమాజ్ సంఘ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించే హీరాసుక్క జయంతిని విజయవంతం చేయాలని ఉట్నూర్ డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గేడం నిరంజన్, ఆత్రం నారాయణలు కోరారు. గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) జిల్లా అధ్యక్షుడు గోడం గణేష్, వివిధ ఆదివాసీ సంఘాల నాయకులకు ఆహ్వాన పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మడావి వసంత్, మడావి బాలాజీ, మెస్రం లక్ష్మణ్, కోట్నాక్ శ్యాంసుందర్, భాస్కర్, ఆత్రం నారాయణ్ పటేల్ పాల్గొన్నారు.

'ఉపాధి' పనుల పరిశీలన

తలమడుగు: మండలంలోని రుయ్యాడి గ్రామంలో చేపడుతున్న ఉపాధి పనులను గురువారం ట్రైనీ కలెక్టర్ శ్రీజ పరిశీలించారు. గ్రామంలో ఎంత మందికి జాబ్ కార్డులు ఉన్నాయి. ఎంత మంది ఉపాధి పనులకు వస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమాకాంత్, ఎంపీవో దిలీప్, సర్పంచ్ పోతరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఆజౌఖ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పరిహారం అందించాలి

తాంసి: పిప్పల్‌కోటి రిజర్వాయర్ నిర్మాణంలో సాగుభూములు కోల్పోతున్న రైతులకు ఎకరానికి రూ.20 లక్షల పరిహారం చెల్లించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సామ సంతోష్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం రైతులకు మద్దతుగా రిలే దీక్షలో పాల్గొన్నారు. ప్రభుత్వం పరిహారం చెల్లించడంలో ఎందుకు జాప్యం చేస్తుందని ప్రశ్నించారు. మండల అధ్యక్షుడు రాకేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి అంకం అశోక్, మండల ఉపాధ్యక్షుడు వెంకటేష్, రైతులు స్వామి, నసీరుద్దీన్, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించేలా..

- పొదుపు సంఘాల సభ్యులకు అవగాహన
- వసూలు కోసం ఐకేపీ ఉద్యోగుల పల్లెబాట



మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులతో మాట్లాడుతున్న అధికారులు

ఆదిలాబాద్‌రూరల్: గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పొదుపు సంఘాల అతివలకు ఏటా బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి ద్వారా రుణాలు అందిస్తున్నారు. ఆయా రుణాలు పొందిన వారు తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకుంటూ ఆర్థికంగా నిలదొక్కుకుని ప్రతీ నెలా రుణ వాయిదాలు చెల్లించాలి. అయితే అవగాహన లేకపోవడం, క్షేత్రస్థాయిలో మహిళల మధ్య తగదాలు వస్తుండడంతో మండలంలో మొండి బకాయిలు పేరుకుపోతున్నాయి. మొండి బకాయిలను వసూలు చేయాలని ఉన్నతస్థాయి అధికారుల నుంచి ఒత్తిడి పెరగడంతో ఐకేపీ ఉద్యోగులు గ్రామాల బాట పడుతున్నారు.

మండలంలో 644 సంఘాలు..

మండలంలో 34 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో 38 గ్రామైక్య సంఘాలున్నాయి. వీటి పరిధిలో 644 స్వయం సహాయక సంఘాలున్నాయి. ఇందులో సుమారుగా 7,100 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. వీరు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం వీరికి ఏటా బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి పథకాల ద్వారా రుణాలు అందిస్తుంది. అయితే 2022– 23 ఆర్థిక సంవత్సరంలో రూ. 16 కోట్ల రుణాలు ఇచ్చేందుకు లక్ష్యం పెట్టుకున్నారు. ఇందులో ఇప్పటి వరకు ఈఏడాది రూ. 9.80 కోట్లు అందజేశారు. వాయిదాలను సక్రమంగా చెల్లించే మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు స్త్రీనిధి పథకం కింద రూ. 1.60 కోట్ల రుణాలు అందజేశారు. ఇందులో రుణాలు పొందినా.. చెల్లించని వారు కూడా ఉన్నారు. బ్యాంక్ లింకేజీ ద్వారా తీసుకున్న రుణాలను చెల్లించడంలో 58 గ్రూపులు ఉండగా రూ. 37 లక్షల వరకు మొండి బకాయిలు ఉన్నాయి. స్త్రీనిధి కింద 32 గ్రూపులకు చెందిన వారు రూ. 28 లక్షలు చెల్లించాల్సి ఉంది.

అవగాహన లేకనే..

రుణాలు తీసుకున్న మహిళలు వ్యాపారంలో డబ్బు పెట్టుబడిగా పెడుతుండగా అవగాహన లేక నష్టపోతున్నారు. వ్యాపార నిర్వహణ, రుణాల చెల్లింపులపై సెర్ప్ ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వాల్సి ఉండగా.. ఎక్కడా అలాంటి కార్యక్రమాలు నిర్వహించడం లేదు. అలాగే చనిపోయిన వారి పేరున ఉన్న రుణాలు చెల్లించేందుకు కుటుంబసభ్యులు ముందుకు రావడం లేదు. దీంతో ఒక్కరు చెల్లించకపోవడంతో మిగిలిన వారు కూడా కట్టడం లేదు. వలసలు వెళ్లిన వారు అందుబాటులోకి రావడం లేదు. వచ్చినా వారు చెల్లించే పరిస్థితులు లేవు. ఫలితంగా బకాయిలు పెరుగుతున్నాయి.

అవగాహన కల్పిస్తున్నాం



మహిళా సంఘాలకు ఇచ్చిన రుణాల్లో మొండి బకాయిలుగా ఉన్న వాటిని గుర్తించి వారు చెల్లించేలా ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తున్నాం. రికవరీ కోసం బృందాలను సైతం ఏర్పాటు చేశాం. ప్రస్తుతం సీజన్ కొనసాగుతున్నందున గ్రామాలకు వెళ్లి తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లించాలని సూచిస్తున్నాం. ప్రధానంగా స్త్రీనిధి రుణాల రికవరీపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం.

– శుద్ధోదన్, ఏపీఎం, ఆదిలాబాద్ రూరల్

మత రాజకీయాలను ప్రోత్సహించొద్దు

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న



జైనథ్: భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే రామన్న

జైనథ్: మత రాజకీయాలను ప్రోత్సహించొద్దని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. గురువారం మండలంలోని కేదర్‌పూర్‌లో హనుమాన్ ఆలయం, గిమ్మ గ్రామంలో సూర్యనారాయణ ఫంక్షన్ హాల్, జైగిరిధారి ఆలయం, రిటైర్డ్ ఆఫీసర్స్ ఫంక్షన్ హాల్, ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నేతృత్వంలోని అన్ని గ్రామాల్లో ఆలయాలు నిర్మిస్తూ.. ఆధ్యాత్మికత పెంపొందించేందుకు కృషి చేస్తోందన్నారు. నిజమైన హిందుత్వ వాది అయిన బీఆర్‌ఎస్‌ను రానున్న ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. గిమ్మ గ్రామంలో ఆధ్యాత్మిక కేంద్రాలకు స్థలాలను విరాళంగా ఇచ్చిన జలగం గంగన్న, కాళ్ల విఠల్ జైగిరిధారి, భగవంత్‌రావ్‌లను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, వైస్ ఎంపీపీ సావాపూరే విజయ్ కుమార్, తుమ్మల వెంకట్ రెడ్డి, సర్పంచ్ లింగారెడ్డి, కోల భోజన్న, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న కేంద్రం

ఆదిలాబాద్‌టౌన్: ప్రజా వ్యతిరేక విధానాలతో కేంద్ర ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జైనథ్ మండలం నిరాల గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, నిరాల సర్పంచ్ సునంద ప్రభాకర్, జెడ్పీటీసీ వెంకట్ రెడ్డి, రోకండ్ల రమేష్, కౌన్సిలర్ శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీసీల సంక్షేమానికి కృషి

ఆదిలాబాద్‌టౌన్: బీసీల సంక్షేమానికి తన వంతుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. ఇందులో సంఘం అధ్యక్షుడు దత్తు, కార్యదర్శి శ్రీనివాస్, కాళ్ల విఠల్, నర్సారెడ్డి పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

బజార్‌హత్నూర్: గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో రూ.15 లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో సీసీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం ఐకేపీ కార్యాలయంలో కస్టం హైరింగ్ సెంటర్ ప్రారంభించారు. జెడ్పీటీసీ మల్లేపూల నర్సయ్య, తహసీల్దార్ గంగాధర్, సర్పంచ్ లావణ్యసాయన్న, ఏపీవో గణేష్, ఉపసర్పంచ్ చట్ల విలాస్, కానిందే రాజారాం, రాజేశ్వర్, కవిందర్, పోతన్న, రఘునేరెడ్డి, సంతోష్, ప్రకాష్ పాల్గొన్నారు.

పేదింటి బిడ్డలకు అండగా ఉంటా..

బోథ్: పేదింటి ఆడ బిడ్డలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 11 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేశారు. బజార్‌హత్నూర్ మండలంలోని గంగాపూర్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త గంగాధర్ ఇటీవల మృతి చెందగా రూ.2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కు అందించారు. జెడ్పీటీసీ సంధ్యారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ రుక్మాన్‌సింగ్, సర్పంచ్ సురేందర్, మండల కన్వీనర్ నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

జైనథ్: ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని బీజేపీ నాయకుడు కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మేడిగూడలో నిర్వహించిన బాజీరావు బాబా సప్తాహ వేడుకలకు హాజరయ్యారు. బాజీరావు భక్తులతో కలిసి భజన, పల్లకి ఊరేగింపులో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాగర్కర్ శంకర్, సంతోష్‌రెడ్డి, కిష్టారెడ్డి, సంజీవ్, దేవిదాస్, బాజీరావు బాబాభక్తులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేలా కార్యక్రమాలు



ప్రశంసా పత్రాలు అందజేస్తున్న ప్రేమేందర్

ఆదిలాబాద్‌అర్బన్: ఉపాధ్యాయుడిగా పని చేసిన ధర్మేందర్ సింగ్ యువతలో, విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేలా అనేక కార్యక్రమాలు చేపట్టారని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు, గణిత మేధావి సర్దార్ ధర్మేందర్ సింగ్ జయంతి సందర్భంగా ఆదిలాబాద్‌లోని ధర్మ పాఠశాలలో కాల్సా ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం రక్తదాన నిర్వహించారు. ముందుగా ధర్మేందర్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గణితం, సైన్స్‌పై నిర్వహించిన ఒలంపియాడ్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మున్సిపల్ చైర్మన్ ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ వెనగంటి సోహన్ సింగ్, బల్బీర్ సింగ్, సత్నం కౌర్, ప్రణీత్ కౌర్, సత్యం సింగ్, సొసైటీ సభ్యులు సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, జీవన్ రెడ్డి, ప్రతాప్, అరుణ్, ప్రశాంత్, శివరాజ్ సింగ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగు సద్వినియోగం చేసుకోవాలి



నార్నూర్: కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఆదిలాబాద్‌టౌన్: కంటివెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని శాంతినగర్ కాలనీలో ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమాన్ని పరిశీలించారు. 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ అజయ్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నార్నూర్: కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యురాలు స్నేహ అన్నారు. గురువారం గాదిగూడ మండలంలోని పర్సువాడ(బి) గ్రామంలో నిర్వహిస్తునన కంటివెలుగు శిబిరాన్ని పరిశీలించారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారు కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఉచితంగా కళ్లద్దాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.

విద్యార్థులు ఒత్తిడికి గురికావొద్దు



మాట్లాడుతున్న అధికారి శ్రీకాంత్

ఆదిలాబాద్‌టౌన్: విద్యార్థులు ఒత్తిడికి గురికావద్దని జిల్లా పొగాకు నియంత్రణ విభాగం అధికారి శ్రీకాంత్ అన్నారు. ప్రణాళిక ప్రకారం, అంశాల వారీగా పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని బాలికల పాఠశాలలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. అర్థంకాని విషయాలను సంబంధిత ఉపాధ్యాయుల ద్వారా నివృత్తి చేసుకోవాలని సూచించారు. పరీక్షలు శాశ్వతం కాదని, సబ్జెక్టుపై పట్టు సాధిస్తే ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో సహాయ సాంఘిక సంక్షేమ అధికారి నారాయణ రెడ్డి, వసతిగృహాల సంక్షేమ అధికారులు సురేందర్, విఠల్, దత్తు, జావేద్, చిరంజీవి, విద్యార్థులు పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్.. మురుగు తొలగించండి..



తాంసి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల వెనుక వైపు ఉన్న మురుగు నీటి గుంతతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. విద్యార్థుల కోసం నిర్మించిన మూత్రశాలల నుంచి వస్తున్న మురుగు బయటకు వెళ్లక అక్కడే నిలిచి ఉంటుంది.

– సంబంధిత అధికారి: శ్రీకాంత్, ఎంఈవో, ఫోన్: 85000 25580

'ప్రభుత్వ భూములు కబ్జా చేస్తున్నారు'



మాట్లాడుతున్న చిట్యాల సుహాసినిరెడ్డి

ఆదిలాబాద్: బీఆర్‌ఎస్ నాయకులు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చిట్యాల సుహాసిని రెడ్డి ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణవాడ కాలనీలో గురువారం నిర్వహించిన శక్తి కేంద్రం కార్నర్ మీటింగ్ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఆదిలాబాద్‌లో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం కింద నిధులు విడుదల చేసినప్పటికీ, సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే జోగు రామన్న, మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ విఫలమయ్యారని విమర్శించారు. పట్టణం నాలుగు దిక్కులా స్వాగత తోరణాలు ఏర్పాటు చేసి, ఇదే అభివృద్ధి అని ప్రజలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో నాయకులు దినేష్ మతోలియా, వేణుగోపాల్, లాలామున్న, తదితరులు పాల్గొన్నారు.

'కేంద్ర పథకాలపై తప్పుడు ప్రచారం'



మాట్లాడుతున్న మాధవ్‌రావు ఆమ్టే

నేరడిగొండ: కేంద్రం అమలు చేస్తున్న పథకాలపై బీఆర్‌ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు, మండల ఇన్‌చార్జి మాధవ్‌రావు ఆమ్టే అన్నారు. గురువారం మండలంలోని వడూర్‌లో ప్రజాగోస.. బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి కేంద్రం నిధులు ఇస్తున్నాప్పటికీ సీఎం కేసీఆర్ వాటిని మళ్లీస్తున్నారని మండిపడ్డారు. రైతులకు రుణమాఫీ చేసిందేమీ లేదన్నారు. ప్రజలు తిరగబడే రోజు వస్తుందన్నారు. కార్యక్రమంలో శక్తి కేంద్ర కార్నర్ ఇన్‌చార్జి బొక్కపెల్లి రాములు, జిల్లా కార్యదర్శి పరశురాం, ధన్‌రాజ్, హీరాసింగ్, సోలంకి ప్రశాంత్, అనుపట్ల సంజీవ్ కుమార్, ధర్మపురి రాఘవులు పాల్గొన్నారు.

పింఛన్ వస్తలేదు

వడూర్ గ్రామానికి చెందిన వృద్ధురాలు బీజేపీ నాయకులతో తన గోడును వెల్లబోసుకుంది. నాకు పింఛన్ రావడం లేదని వాపోయింది. జిల్లా ఉపాధ్యక్షుడు మాధవ్‌రావు ఆమ్టే మాట్లాడుతూ.. రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, అర్హులైన ప్రతిఒక్కరికీ పింఛన్ అందేలా చూస్తామన్నారు.

'ఆదివాసీలకు అన్యాయం చేయొద్దు'



మాట్లాడుతున్న సెడ్మకి ఆనంద్‌రావ్

ఆదిలాబాద్‌రూరల్: గిరిజన తెగలో ఇతర 11 కులాలను చేర్చి ఆదివాసీలకు అన్యాయం చేయవద్దని ఆదివాసీ జిల్లా నాయకుడు సెడ్మకి ఆనంద్‌రావ్ అన్నారు. గురువారం ఆదిలాబాద్ రూరల్ మండలంలోని కేబీ కాలనీలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఈనెల 20న ఐటీడీఏ ముట్టడికి పిలుపునివ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ కుల పెద్దలు మెస్రం దేవురావ్, రాంజీ, నాగోరావ్, సెడ్మకి భూమన్న, మంతు పాల్గొన్నారు.

ఐటీడీఏ ముట్టడిని విజయవంతం చేయండి

బోథ్: ఉట్నూర్‌లోని ఐటీడీఏ కార్యాలయ ముట్టడికి ఆదివాసీలందరూ తరలిరావాలని ఆదివాసీ నాయకులు కోరారు. గురువారం బోథ్ మండల కేంద్రంలో వారు మాట్లాడారు. అసెంబ్లీలో వాల్మీకి, బోయ, ఖైతి లంబాడాలతో పాటు 11 కులాలను షెడ్యూల్ తెగల జాబితాలో చేరుస్తున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటనపై వారు మండిపడ్డారు. కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా సలహాదారులు శంకర్, విశ్వేశ్వర్, సంగ్రాం, మారుతి, కేశవ్, భీంరావ్ పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

నేరడిగొండ: పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎస్సెస్సీ ఇంటర్నల్ వెరిఫికేషన్ టీం సభ్యులు సూచించారు. గురువారం మండలంలోని తేజాపూర్ జెడ్పీఎస్‌ఎస్ పాఠశాలను తనిఖీ చేశారు. బజార్‌హత్నూర్ పీజీ హెచ్‌ఎం ప్రత్యూష, మహేందర్, బాపురావులు మాట్లాడుతూ.. పరీక్షలంటే భయాందోళన చెందకుండా ప్రణాళికాబద్ధంగా చదవాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ గౌడ్, సిబ్బంది, ఎస్‌ఎంసీ చైర్మన్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

మాజీ ఎంపీ పరామర్శ

తలమడుగు: మండలంలోని లింగి, కజ్జర్ల గ్రామాలలో బాధిత కుటుంబాలను బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు పరామర్శించారు. లింగి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ తోట వెంకటేశ్ మాతృమూర్తి అమృతబాయి మరణించడంతో కుటుంబసభ్యులను పరామర్శించారు. కజ్జర్ల గ్రామానికి చెందిన శార్ద విట్టల్, అలుగంటి నర్సింహులు, ఇటీవల మృతిచెందడంతో కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు దేవరెడ్డి, జీవన్‌రెడ్డి, మొట్టె కిరణ్‌కుమార్, అబ్దులా, ఉత్తమ్, వెంకటేశ్, వెంకట్‌రెడ్డి, నర్సింహులు పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్: మండలంలోని జాతర్ల గ్రామంలో డీఆర్‌డీఏ ఏపీడీ అర్క చరణ్‌దాస్ తల్లి రాధబాయి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఆదిలాబాద్ మాజీ ఎంపీ గొడం నగేష్ గురువారం గ్రామానికి చేరుకొని అర్క చరణ్‌దాస్, హరిదాస్, మధుకర్, తుకుడోజీలను పరామర్శించారు. ఎంపీటీసీ పెందూర్ ఈశ్వర్, నానం రమణ, చంద్రకాంత్‌బాబు ఉన్నారు.

కఠినంగా శిక్షించాలి

బోథ్: ఇచ్చోడ మండలానికి చెందిన జర్నలిస్టు ఖమర్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని బోథ్ మండల జర్నలిస్టులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జర్నలిస్టుపైనే అట్రాసిటీ కేసు నమోదు చేయడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో విలేకరులు సాయిని గంగాధర్, మంచికుంట సతీష్, రాము, నవీన్, పురుషోత్తం, అనిల్, దినేష్ రెడ్డి, ప్రవీణ్ పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి

తలమడుగు: రైతుల సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్ ఉమ్రాన్‌ఖాన్ వినతిపత్రం అందజేశారు. రైతు పద్మకర్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ హామీ ప్రకారం రైతులకు లక్ష రుణమాఫీ చేయాలన్నారు. పంటలకు 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతులు కాడే రాములు, ప్రేమేందర్, భీమన్న పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

నేరడిగొండ: పరిసరాల పరిశుభ్రత పాటించాలని సర్పంచ్ జాదవ్ కల్యాణి అన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని సవర్గాం గ్రామంలో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించారు. పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పిచ్చిమొక్కలు తొలగించారు.

సన్మానం

ఆదిలాబాద్‌రూరల్: ఇటీవల బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా నియమితులైన చిక్కాల దత్తు, కలాల శ్రీనివాస్‌ను ఏఐసీసీ సభ్యురాలు గండ్రత్ సుజాత గురువారం సంఘ భవనంలో సన్మానించారు. ఇందులో ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంజీవ్ రెడ్డి, కౌన్సిలర్ అంబకంటి అశోక్, ఎన్‌ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు శాంతన్ రావు, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ వసీం, సంజయ్, శేఖర్, గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

టీబీ పరీక్షలు చేయించుకోవాలి



మాట్లాడుతున్న వైద్యాధికారి ఎండీ సద్దాం

నేరడిగొండ: టీబీ లక్షణాలు ఉంటే వైద్య పరీక్షలు చేయించుకోవాలని నేరడిగొండ పీహెచ్‌సీ వైద్యాధికారి ఎండీ సద్దాం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 43 మందికి టీబీ పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీబీ రోగులు దగ్గినప్పుడు ఒకరి నుంచి మరొకరికి వ్యాధి వ్యాప్తి చెందుతుందన్నారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, ఐపీవోల ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
ఆదిలాబాద్
99516 02888
99122 20764
Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఆదిలాబాద్ : కె.రమేష్ - 8019715058
బోథ్ : ఖాజా మొయినొద్దీన్ - 7997958184
టోల్ ఫ్రీ నెం.: 1800 425 9899